ఆర్ఓఆర్ చట్టంపై ప్రజాభిప్రాయ సేకరణ

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 20 : ప్రభుత్వం చేపట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం-2024 ముసాయిదా బిల్లుపై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు. ప్రజలు తమ అభిప్రాయాలను ఈ నెల 23వ తేదీలోగా https://ccla.telangana.gov.inలో, ఈ-మెయిల్ ద్వారా అయితే ror2024-rev@telangana.gov.in లో, పోస్ట్ ద్వారా అయితే సీసీఎల్ఏ కార్యాలయం, ల్యాండ్ లీగల్ సెల్, నాంపల్లి స్టేషన్ రోడ్, అన్నపూర్ణ హోటల్ ఎదురుగా, హాబిడ్స్, హైదరాబాద్-500001 పంపించవచ్చని వివరించారు. 23న కలెక్టరేట్‌లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని, జిల్లాలోని నిపుణులు సదస్సుకు హాజరై తమ సూచనలు అందించాలని తెలిపారు.

ఆసిఫాబాద్ కలెక్టర్‌కు వినతి

రెబ్బెన, ఆగస్టు 20 : రెబ్బెన మండలంలోని పీఏసీఎస్‌లో జరిగిన అవినీతిపై సీబీసీఐడీతో విచారణ చేయించి, న్యాయం చేయాలని కోరుతూ కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ దోత్రేకు మంగళవారం రైతులు వినతిపత్రం అందించినట్లు మాజీ జడ్పీటీసీ వేముర్ల సంతోష్ తెలిపారు. 10, 15 ఏళ్ల క్రితం చనిపోయిన రైతులపై యేటా రెన్యూవల్ చేసుకుంటూ రుణ మాఫీలను బ్యాంకర్ల సాయంతో కాజేశారని పేర్కొన్నారు. బ్యాంకులో రుణం లేకపోయినా రైతులు ఎరువుల కోసం అందించిన పట్టాపాస్ పుస్తకం, ఆధార్‌కార్డు సాయంతో చాలా మందిపై సీఈవో, బ్యాంకర్లు కలిసి రుణాలు తీసుకున్నారని ఆరోపించారు. రైతులకు రుణాలు ఇచ్చే క్రమంలో ఫిక్స్డ్ డిపాజిట్ కింద 40 శాతం డిపాజిట్లను కూడా వారికి తెలియకుండానే బ్యాంకర్ల సాయంతో సీఈవో దోచుకున్నారని పేర్కొన్నారు. దీంతో సర్కారు అమలు చేసిన రుణమాఫీకి రైతులు అర్హత కోల్పోయారని తెలిపారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, రెబ్బెన మండలంలోని రైతులందరికీ రైతు రుణమాఫీకి అర్హులయ్యేలా చేయించాలని విన్నవించినట్లు పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో మాజీ సర్పంచ్‌లు చెన్న సోమశేఖర్, లెండుగుర గంటు మేర, గౌడ సంగం జిల్లా అధ్యక్షుడు మోడెం సుదర్శన్‌గౌడ్, సంజీవ్‌కుమార్‌జైస్వాల్, బొమ్మినేని సత్యనారాయణ, శ్రీనివాసగౌడ్ రైతులు పాల్గొన్నారు.

ధర్నా విజయవంతం చేయండి

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 20 : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమల కోసం ఈ నెల 22 ఉదయం 11 గంటలకు ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు నందిరామయ్య, మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తిలక్ నగర్‌లో మంగళవారం జిల్లా నాయకులతో సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యు లు రమాదేవి, బాపురావ్, పురంశెట్టి బాబు, లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

మందమర్రి, ఆగస్టు 20 : కళ్యాణిఖని, మందమర్రి లయన్స్ క్లబ్ సహకారంతో ఆటో యూనియన్, ఆటో కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం మందమర్రి పట్టణంలోని సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఆటో యూనియన్ ప్రణాళికా సంఘం చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షుడు రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికులు, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనారోగ్యంతో మహిళ మృతి

కెరమెరి, ఆగస్టు 20 : సాంగ్వీ గ్రామానికి చెందిన ఆదే లక్ష్మీబాయి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న లక్ష్మీబాయి, హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖాన శస్త్ర చికిత్స చేయించుకున్నది. ఇంటికి వచ్చిన ఆమె, కొద్ది రోజులు బాగానే ఉన్నా మంగళవారం ఉదయం అకస్మాత్తుగా మృతి చెందింది. వేరే రాష్ట్రానికి చెందిన గోపాల్ ఆర్ఎంపీగా సాంగ్వీలో వైద్య సేవలు అందిస్తుండగా, లక్ష్మీబాయి అతడిని ప్రేమించి పెళ్లి చేసుకున్నది. బిడ్డ, కొడుకు ఉన్నారు. కొన్నాళ్ల తర్వాత గోపాల్ ఆమెను వదిలేసి వెళ్లిపోగా, ఆమె కూలీ పనులు చేస్తూ పిల్లలను పోషించుకుంటున్నది. పిల్లలు అనాథలుగా మారారు. కూతురు ఇంటర్, కొడుకు 5వ తరగతి చదువుతుండగా, ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

PASSPORT MISSING
I, SHAHEDA BEGUM W/o. MOHAMMED ISMAIL R/o. H.No. 3-5-248, Tatiguda, Adilabad, T.G., I lost my original Passport No. H4562641 Date of Issue 23-07-2009, Date of expiry 23-07-2019 and the same has been lost by me on 02-08-2024 at Tamsi Bus stand Adilabda while I was there to take xerox copies If anybody found please Contact No. 94914 61742

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్
- భీమారం జడ్పీ ఉన్నత పాఠశాల సందర్శన

తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

భీమారం, ఆగస్టు 20 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. భీమారం జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలు, పాఠశాల ఆవరణలోని తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. పాఠ్యాంశాల బోధనలో కార్యాచరణ ప్రకారంగా తరగతులు నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవరమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సృజనాత్మకత పెంచుకోవాలి

- మంచిర్యాల డీఈవో యాదయ్య

జైపూర్, ఆగస్టు 20 : విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మక నైపుణ్యాన్ని పెంచుకోవాలని మంచిర్యాల డీఈవో యాదయ్య అన్నారు. ఇందారం జడ్పీ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. చదువుతోపాటు, నిత్య జీవితంలో అవసరమయ్యే మెలకువలు నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు రాసిన ఉత్తరాలను పరిశీలించారు. ఇంటర్‌నెట్, సెల్‌ఫోన్ వినియోగం పెరిగిన ఈ రోజుల్లో ఉత్తరాలు రాయడం అభినందనీయమన్నారు. ఉత్తరాలు రాసిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. అనంతరం తరగతి గదులు, వసతి సౌకర్యాలు పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

22న నిర్ధారణ శిబిరం

నస్పూర్, ఆగస్టు 20 : తెలంగాణ సమగ్ర శిక్ష భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు ఈ నెల 22న జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్ధారణ శిబిరం నిర్వహించనున్నట్లు డీఈవో యాదయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 ఏండ్ల లోపు దివ్యాంగ విద్యార్థులకు వినికిడి యంత్రాలు, వీల్‌చైర్లు, స్మార్ట్‌ఫోన్లు పొందేందుకు ఈ శిబిరానికి హాజరుకావాలని కోరారు. ఆధార్‌కార్డు, సదరం సర్టిఫికెట్, రేషన్ కార్డు, రెండు పాస్‌ఫొటోలతో హాజరవ్వాలని సూచించారు. వివరాలకు 83283 63596 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

ఓపెన్ స్కూల్ పరీక్ష ఫీజు చెల్లించాలి

ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాలని డీఈవో యాదయ్య తెలిపారు. అపరాద రుసుం రూ.25తో సెప్టెంబర్ 4వ తేదీ వరకు, రూ.50 అపరాద రుసుంతో సెప్టెంబర్ 9వ తేదీ వరకు telangaopenschool.org వెబ్‌సైట్‌లో చెల్లించాలని సూచించారు.

నెలనెలా వేతనాలివ్వాలి

చెన్నూర్, ఆగస్టు 20 : ప్రభుత్వ దవాఖానల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నెలనెలా వేతనాలివ్వాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్ స్టేట్ ఆర్గనైజర్స్ మహేశ్, శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు చెన్నూర్ ప్రభుత్వ దవాఖానలో మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన తెలిపారు. అనంతరం సూర్యపేట జనరల్ దవాఖానలో ఔట్ సోర్సింగ్ పనిచేస్తూ నెలనెలా వేతనం అందక ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురై, ఇటీవల మృతి చెందిన షేక్ వసీం చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారమై, షేక్ వసీం ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. వారి కుంటుబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఇంట్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ సత్యనారాయణకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

సిర్పూర్(టీ), ఆగస్టు 20 : సిర్పూర్(టీ) సామాజిక దవాఖాన వైద్య సిబ్బంది, ఔట్ సోర్సింగ్ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించి, సకాలంలో ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘం అధ్యక్షుడు షరీఫ్, ఇజార్‌హుస్సేన్, సాయిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లంపల్లి, ఆగస్టు 20 : వంద పడకల దవాఖానలో విధులు నిర్వర్తిస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ మెడికల్ హెల్త్ అవుట్ సోర్సింగ్ అండ్ కాంట్రాక్ట్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు. దవాఖాన ఎదుట ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.


చెన్నూర్ : సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

సిర్పూర్(టీ) : దవాఖాన వద్ద నిరసన తెలుపుతున్న సీహెచ్‌సీ సిబ్బంది

నీళ్ల కోసం మహిళల పాట్లు

కెరమెరి, ఆగస్టు 20 : మండలంలోని ఝరి గ్రామంలో నీటి సమస్య ఏర్పడింది. ఉదయం లేవగానే మళ్లీ నీళ్ల కోసం మహిళలు క్యూ కట్టాల్సిన పరిస్థితి దాపురించింది. నెల రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు సరఫరా కాకపోవడంతో గ్రామాల్లో నీటి సమస్య పాత రోజులను గుర్తు చేస్తున్నది. ఝరి గ్రామంలోని అన్ని వాడల్లో మోటర్ ద్వారా నీళ్ల సరఫరా చేస్తుండగా, మోడీ పాఠశాల రోడ్డు కాలనీవాసులకు బోరు తప్ప ఏ సౌకర్యమూ లేదు. సంబంధిత అధికారులకు సమస్యపై ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి బోరు వద్ద నీళ్ల కోసం వేచి ఉండాల్సి వస్తున్నదని వాపోతున్నారు. సంబంధిత అధికారులు ఝరి స్కూల్‌రోడ్డు కాలనీ ప్రజలకు నీళ్ల సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

బోరు వద్ద బిందెలతో గుమిగూడిన మహిళలు

ఉపాధ్యాయుల ఔదార్యం

ఆర్థిక సాయం అందజేస్తున్న ఉపాధ్యాయులు

దండేపల్లి, ఆగస్టు 20 : దండేపల్లి మండలం తాళ్లపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తమ ఔదార్యం చాటుకున్నారు. చిన్నతనంలోనే తండ్రిని పోగొట్టుకున్న తమ పాఠశాల విద్యార్థులకు అండగా నిలిచారు. దండేపల్లి మండలం తాళ్లపేటకు చెందిన ఆత్రం లచ్చుపటేల్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా, కుటుంబ పరిస్థితి బాగోలేకపోవడంతో ఉపాధ్యాయులు రూ.5 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుదర్శన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంచిర్యాల టౌన్/మందమర్రి, ఆగస్టు 20 : మంచిర్యాల పట్టణంలోని ఏసీసీ సబ్ స్టేషన్ పరిధి ప్రాంతాల్లో బుధవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏడీఈ వేణు గోపాల్ తెలిపారు. 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్ (12.5 ఎంవీఏ సామర్థ్యం) పునరుద్ధరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని మార్కెట్ ఏరియా, జన్మభూమినగర్, జాఫర్ నగర్, ఇక్బాల్ అహ్మద్ నగర్, ఇందిరానగర్, గౌతమీనగర్, ఇస్లాంపుర, హైటెక్‌సిటీ, సుభాష్‌రోడ్, ఎంసీసీ ఏరియా, అండాళమ్మకాలనీ, గ్రీన్‌సిటీ, లక్ష్మీ నగర్, వికాస్‌నగర్, మారుతీనగర్, రాళ్లపేట ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు. అలాగే మందమర్రిలోని గద్దరేగడి, క్యాతనపల్లి, తిమ్మాపూర్ ప్రాంతాలకు ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు ఎన్‌పీడీసీఎల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ ఎన్ రాజశేఖర్ తెలిపారు.

గంజాయి కేసులో ఒకరికి జైలు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఆగస్టు 20 : గంజాయి కేసులో ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన చునార్కర్ ముకుందరావుకు ఐదేళ్ల జైలుతో పాటు రూ.లక్షల జరిమానా విధిస్తూ మంగళవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేశ్ తీర్పునిచ్చినట్లు ఆసిఫాబాద్ సీఐ సతీశ్ తెలిపారు. చునార్కర్ ముకుందరావు పత్తి చేనులో గంజాయి సాగుచేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు 2021లో అప్పటి ఎస్ఐ చంచు భుమన్న తనిఖీ చేయగా, సుమారు 50 గంజాయి మొక్కలు లభ్యమయ్యాయి. అప్పటి సీఐ అశోక్ నిందితుడిపై కేసు నమోదు చేశారు. కాగా, మంగళవారం కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా నేరం రుజువవడంతో నిందితుడికి జడ్జి శిక్ష వేశారు. డీఎస్పీ సదయ్య, సీఐ సతీశ్, పోలీస్ సిబ్బందిని ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు అభినందించారు.

పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

తాండూర్, ఆగస్టు 20 : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను మంగళవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులు, నాయకులు, గౌడజన హక్కుల పోరాట సమితి, మోకుదెబ్బ సభ్యులు ఘనంగా నిర్వహించారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో పీ శ్రీనివాస్, సీఐ కే కుమారస్వామి, వివిధ పార్టీల నాయకులు, గౌడజన హక్కుల పోరాట సమితి, మోకుదెబ్బ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భీం విగ్రహానికి స్థలం కేటాయించాలి

తాండూర్, ఆగస్టు 20 : మండలంలోని కిష్టంపేటలో సర్వే నంబర్ 23 ప్రభుత్వ భూమిలో ఆదివాసీ భవనం, కుమ్రం భీం విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ), అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో ఆదివాసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మండిగ రవీందర్, తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి యాపల సమ్మయ్య, మాజీ సర్పంచ్ గడ్డం మణికుమార్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ, కొలవార్ సేవ సంఘం, తోటి సేవా సంఘం, రాజ్ గోండ్ సేవ సమితి నాయకులు, సభ్యులు ఉన్నారు.

విద్యార్థులకు వాటర్ బాటిళ్ల పంపిణీ

పెంచికల్‌పేట్, ఆగస్టు 20 : మండలంలోని చెడ్వాయి జడ్పీ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీ రమేశ్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం 182 మంది విద్యార్థులకు వాటర్ బాటిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పొట్టె రమేశ్, వాసాల రాజవర్ధన్, తైదల రవి, ఉత్తం బిస్వాస్, ఉపాధ్యాయులు ఇందారపు సంతోష్, ఎం రాజకమలాకర్ రెడ్డి, దుర్గం శిల్ప, ఆత్రం ద్రుపద, దరి వెంకటేశ్, అబ్దుల్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

దండేపల్లి, ఆగస్టు 20 : దండేపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఆధార్ నమోదు కేంద్రాన్ని తహసీల్దార్ సంధ్యా రాణి పున:ప్రారంభించారు. ఆధార్ నమోదు కేంద్రాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్త ఆధార్‌తో పాటు, మార్పులు, చేర్పులు చేసుకోవచ్చన్నారు. ఈమె వెంట నాయబ్ తహసీలాదర్ విజయ, ఆధార్ కేంద్రం నిర్వాహకులు అర్చన ఉన్నారు.

శివబోడి పూజలు

కెరమెరి, ఆగస్టు 20 : ఝరి గ్రామంలో ఆదివాసులు మంగళవారం శివబోడి పూజలు నిర్వహించారు. గ్రామ సంక్షేమం కోసం ఇంటింటా పాతబుట్ట, చాటలో ఆహర దినుసులకు సంబంధించిన కొన్ని వస్తువులతో ఒక దగ్గర సమీకరించారు. వాటన్నిటినీ మూటగట్టి దేవరి, పటేల్ ఆధ్వర్యంలో గ్రామపెద్దలు ఊరి పొలిమేరకు తీసుకొచ్చి ఓ చెట్టు వద్ద ఉంచారు. అక్కడే ప్రత్యేక పూజలు నిర్వహించి, మేకలు, కోళ్లను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. గోండ్ ఝరి, కొలాం ఝరి ఆదివాసులు పాల్గొన్నారు.

నేడు సమీక్షా సమావేశం

దహెగాం, ఆగస్టు 20 : దహెగాం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సంబంధిత అధికారులతో పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజేందర్ మంగళవారం తెలిపారు. 3 గంటలకు సమావేశం ఉంటుందని, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు హాజరవ్వాలని పేర్కొన్నారు.

ఉద్యమాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లాలి

మంచిర్యాల (ఏసీసీ) : బీసీ ఉద్యమాన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామస్థాయికి తీసుకుపోవాలని బీసీ ఐక్యకార్యాచరణ కమిటీ నాయకుడు వడ్డేపల్లి మనోహర్ అన్నారు. జిల్లాలోని బీసీ భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో బీసీ నాయకులు పాల్గొని, వివిధ అంశాలపై చర్చించారు. గుమ్ముల శ్రీనివాస్, నరేడ్ల శ్రీనివాస్, కర్రి లచ్చన్న, రాజేశం గౌడ్, బుద్ధి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

కాగజ్‌నగర్, ఆగస్టు 20 : కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో పండుగలు ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, పట్టణ సీఐ శంకరయ్య సూచించారు. కాగజ్‌నగర్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. నవరాత్రోత్సవాల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అంజయ్య, గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళల రక్షణే ముఖ్యం

లక్సెట్టిపేట, ఆగస్టు 20 : మహిళలు, చిన్న పిల్లలు, యువతులకు భద్రత కల్పించడమే ముఖ్య లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తున్నదని మంచిర్యాల షీటీం ఎస్ఐ హైమా అన్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో మంగళవారం షీటీంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, సిబ్బంది రాణి, శివ ప్రియ, వినయ్, షీటీం పోలీసులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 20 : జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో బాల బాలికల రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అత్యాచార బాధితులు భరోసా సెంటర్‌ను ఎలా ఆశ్రయించవచ్చు, వారికి భరోసా సెంటర్లో లభించే సదుపాయాలు, సేవల గురించి వివరించారు. ఆపదలో ఉన్నవారు 100కి కాల్ చేయాలని, భరోసా టోల్ ఫ్రీ నంబర్ 87126 70561, షీ టీం నంబర్ 87126 70565, చైల్డ్ లైన్ నంబర్ 1098ను సంప్రదించి సాయం పొందాలని సూచించారు.

నివేదికను కలెక్టర్‌కు అందజేస్తాం

దహెగాం, ఆగస్టు 20 : దహెగాం గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యల నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని డీఎల్పీవో అమర్‌హుస్సేన్ తెలిపారు. దహెగాం మండలంలోని రోడ్ల పరిస్థితిపై పలువురు యువకులు 17న కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం దహెగాం గ్రామ పంచాయతీని డీఎల్పీవో సందర్శించారు. ఎంపీడీవో రాజేందర్, కార్యదర్శి ప్రణిత్‌బాబు, యువకులు పాల్గొన్నారు.

రీడింగ్ క్యాంపెయిన్ ప్రోగ్రాం

రెబ్బెన, ఆగస్టు 20 : తుంగెడ గ్రామంలో గల ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో రీడింగ్ క్యాంపెయిన్ ప్రోగాం నిర్వహించారు. విద్యార్థులతో పుస్తకాలు చదివించి, వారికి అర్థమయ్యేలా వివరించినట్లు హెచ్ఎం సత్తయ్య తెలిపారు. కథల పుస్తకాలు, కార్డ్స్, పోస్టర్లు, వికాసం 1, 2 ద్వారా పిల్లలకు బొమ్మలు చూపించి, మాట్లాడటం, అక్షరాలు చెప్పడం, పదాలను చెప్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు లింగయ్య, వనిత ఉన్నారు.

సమీక్షా సమావేశం

కాసిపేట, ఆగస్టు 20 : కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ ఆధ్వర్యంలో కార్యదర్శులతో పలు విషయాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని, పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా మెర్జింగ్ స్టేట్‌మెంట్ త్వరగా తయారు చేసి, టీ పోల్ ఎంట్రీ చేసేందుకు రెడీగా ఉండాలని సూచించారు. పారిశుధ్య పనులు నిరంతరంగా కొనసాగించాలని లిపారు. ఈ సమావేశంలో ఎంపీవో షేక్ సఫ్దర్ అలీ, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీనారాయణ, ఏపీవో నవీన కుమార్, ఈసీ మల్లేశ్, కార్యదర్శులు పాల్గొన్నారు.

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

రెబ్బెన, ఆగస్టు 20 : 108, 102 సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ ప్రోగాం మేనేజర్ సామ్రాట్ సూచించారు. రెబ్బెన పీహెచ్‌సీ వద్ద 108, 102 వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా గర్భిణులతో మాట్లాడి, సర్వీసు, సేవలకు సంబంధించిన సమాచారం రాబట్టారు. అంబులెన్స్ పైలట్ సంతోష్, నానయ్య, ఈఎంటీ శ్రీకాంత్, పరశురాం ఉన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు

నస్పూర్, ఆగస్టు 20 : ఎల్‌జీ హోప్ టెక్నికల్ స్కిల్ అకాడమీ, ఈసీఐఎల్ కుషాయిగూడ హైదరాబాద్ సౌజన్యంతో రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, ఏసీ రిపేర్, గ్యాస్ చార్జింగ్, తదితర కోర్సుల్లో వెనకబడిన తరగతుల నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్‌కుమార్ మంగళవారం తెలిపారు. 18 నుంచి 25 ఏళ్లలోపు వారు, పది, ఇంటర్, ఐటీఐ ఉత్తీర్ణత కలిగినవారు 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఇసుక వేలం

రెబ్బెన, ఆగస్టు 20 : దేవులగూడ గ్రామం వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 55 ట్రాక్టర్ల ఇసుకను ఇటీవల పట్టుకోగా, తహసీల్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం వేలం వేసినట్లు తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఏడీ గంగాధర్ తెలిపారు. 160 క్యూబిక్ మీటర్ల ఇసుకకు రూ.1,01,360కు రెబ్బెనకు చెందిన రమేశ్ దక్కించుకున్నట్లు పేర్కొన్నారు.

అవగాహన ఉండాలి

భీమారం, ఆగస్టు 20 : దోమల నివారణపై అవగాహన ఉండాలని ఇన్‌చార్జి డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అనిత పేర్కొన్నారు. భీమారం జడ్పీ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు ఐ స్క్రీనింగ్ కార్యక్రమం చేపట్టారు. 2005 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుకు ఆత్మీయ వీడ్కోలు

బెల్లంపల్లి, ఆగస్టు 20 : బెల్లంపల్లి సబ్ యూనిట్‌లో హోంగార్డుగా విధులు నిర్వర్తించిన ఎండీ జలీల్‌ను రామగుండం సీపీ శ్రీనివాసులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. రామగుండం సీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జలీల్‌కు ఆత్మీయ వీడ్కోలు పలికారు. పోలీస్ శాఖలో 38 ఏళ్లుగా హోంగార్డుగా బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించి, అధికారుల మన్ననలు పొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, జోన్ హోంగార్డ్స్ ఇన్‌చార్జి ఏఆర్ ఎస్ఐ భీరమ్‌సింగ్ ఉన్నారు.

'భూ దందా చేస్తే సహించేది లేదు'

మందమర్రి, ఆగస్టు 20 : భూ దందా ఎవరు చేసినా సహించేది లేదని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు. మందమర్రి పట్టణంలోని సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 136 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీశ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నులిగొండ వెంకటేశ్వర్లు, నాయకులు సొతుకు సుదర్శన్, గుడ్ల రమేశ్, బండి సదానందం, దుర్గం నరేశ్, మంద తిరుమల్ రెడ్డి, పాషా, నోముల ఉపేందర్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

'సీజనల్'పై అప్రమత్తంగా ఉండాలి

వాంకిడి, ఆగస్టు 20 : వర్షాకాలంలో విద్యార్థులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మండల ఆరోగ్య విస్తరణాధికారి రవిదాస్ సూచించారు. వాంకిడి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలంలోని వెల్గి గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులకు వైరల్ ఫీవర్ లాంటి పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో ఉద్ధవ్, ఎంవో సుమంగళి, ఏఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారత్ బంద్ విజయవంతం చేయాలి

మంచిర్యాల (ఏసీసీ), ఆగస్టు 20 : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బుధవారం చేపడుతున్న భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నేతలు పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగవిరుద్ధమని పేర్కొన్నారు. 2004లో ఐదుగురితో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ, ఎస్టీ ఉపకులాల వర్గీకరణ సాధ్యం కాదని, రాజ్యాంగ విరుద్ధమని తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. ఆర్టీసీ, విద్యాసంస్థలు, ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలు మద్దతిచ్చి సహకరించాలని కోరారు. జుపాక సుధీర్, పొట్ట మధుకర్, ఆసాది పురుషోత్తం, పాల్తెపు శంకరయ్య, కుంభాల రాజేశ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

కాగజ్‌నగర్, ఆగస్టు 20 : రుణమాఫీ కాని రైతులు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని కాగజ్‌నగర్ మండల వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగజ్‌నగర్ మండలం వంజీరి రైతు వేదికలో వివిధ కారణాలతో రుణమాఫీ కాని రైతులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. నెల పాటు దరఖాస్తులు స్వీకరించి, అర్హులకు రుణమాఫీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

రెబ్బెన, ఆగస్టు 20 : రెబ్బెన మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ కాని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు ఏఈవో రాకేశ్ తెలిపారు. రుణమాఫీ కాని రైతులు ఫారం నింపి, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జతపర్చి అందించాలని సూచించారు.

'బేటీ బచావో-బేటీ పడావో'పై అవగాహన

శ్రీరాంపూర్, ఆగస్టు 20 : శ్రీరాంపూర్ ఏరియా ఏయిమ్స్ హైస్కూల్‌లో మంగళవారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం నిర్వాహకులు బేటీ బచావో-బేటీ పడావో పథకంపై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా సాధికారత కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ విజయ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక పాల్గొని, పలు విషయాలు వివరించారు. ప్రిన్సిపాల్ మైదం రామ కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బేకరీ యజమానికి రూ.10 వేల జరిమానా

సీసీసీ నస్పూర్, ఆగస్టు 20 : సీసీసీ నస్పూర్‌లోని బెంగళూర్ బేకరీకి మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీశ్ రూ.10వేల జరిమానా విధించారు. నస్పూర్‌కాలనీలోని బెంగళూర్ బేకరీని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తినుబండరాల తయారీని పరిశీలించారు. శుభ్రత లేకుండా తినుబండరాలు తయారు చేస్తున్నారని, వంట గదిలో చిమ్ని లేకపోవడంతో పొగ ఇండ్లలోకి వెళ్లి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుండడంతో జరిమానా విధించినట్లు కమిషనర్ తెలిపారు.

రైతులకు అవగాహన

కాసిపేట, ఆగస్టు 20 : ముత్యంపల్లి రైతువేదికలో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వరిలో చీడపీడలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చ జరిపారు. రైతులకు పంట రుణమాఫీ ఫిర్యాదులపై సందేహాల నివృత్తి చేశారు. మండల వ్యవసాయాధికారి చల్లా ప్రభాకర్, వ్యవసాయ విస్తరణాధికారి కే దీప్తి, రైతులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్, ఆగస్టు 20 : పెంచికల్‌పేట్ రైతు వేదికలో రైతులకు పంటల సాగుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించినట్లు ఏఈవో లావణ్య తెలిపారు. రుణమాఫీ కాని రైతుల సందేహాలను సైతం నివృత్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీవిద్య, రైతులు పాల్గొన్నారు.